సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Channel Telugu News

సంపుటి : 02 | సంచిక : 85 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 19.07.2025



## జాడలేని జాయ మల్లేశం

- ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టుకు ఆదేశాలు
- తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ నేత
- హైకమాండ్ చర్యలు ఉండేనా..?

పేజీ 2



## జల వివాదాలపై బీఆర్ఎస్ విష ప్రచారం

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**జనగామ, మన చౌరాస్తా :** జల వివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బీఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జల వివాదంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన జనగామ పర్యాటనలో భాగంగా మీడియాతో మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడిరచారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం.. చర్చిద్దామా..' అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు అయ్యిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి నేడు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్ర మంత్రి బండి అన్నారు. మరో వైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. సమావేశంలో జనగామ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్, మాజీ ఎంపీ గుండె విజయ రామరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్,, జిల్లా ప్రధాన కార్యదర్శులు శోభనబోయిన శివరాజ్ యాదవ్, దుబ్బ రాజశేఖర్, భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**ములుగు, మన చౌరాస్తా :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగామ జిల్లా అధ్యక్షుడు యు.నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ధీర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షుడు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గండ్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మందాటి రజిని, ఉపాధ్యక్షురాలిగా పోచంపల్లి రజిత శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# జాడలేని 'జాయ'

(మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి)

- ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టుకు ఆదేశాలు
- తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ నేత మల్లేశం
- హైకమాండ్ చర్యలు ఉండేనా..?

జాయ మల్లేశం.. జనగామకు చెందిన కాంగ్రెస్ నేత.. నిత్యం సోషల్ మీడియా గ్రూపుల్లో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల పేరుతు పోస్టులు పెడుతూ హల్ చేసే ఆయన ప్రస్తుతం జాడ లేకుండా పోయాడు. కారణం ఆయనపై నమోదైన కేసు అనే తెలుస్తోంది. దాదాపు గత 20 రోజులుగా ఆయన పార్టీ కార్యక్రమాలు, నేతలకు, కుటుంబ సభ్యులకు కూడా అందుబాటు లేకుండా పోయినట్టు తెలుస్తోంది.

**అసలు కథ ఇది..**

జనగామకు చెందిన జర్నలిస్టు మరెడి వినయ్ కుమార్ జూన్ 20న ఓ హోటల్‌లో టీ తాగేందుకు వెళ్లగా అదే సమయంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ జాయ మల్లేశం కులం పేరుతో దూషించాడని వినయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో వీరి మధ్య కొన్ని లావాదేవీలు జరిగిన క్రమంలో వినయ్ కుమార్‌కు మల్లేశం రూ.3.5 లక్షలు బాకీ ఉన్నాడని.. ఆ డబ్బులు అడగడంతో వినయ్ కుమార్ పై జాయ దుర్భషలాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి జాయను నిందితుడిగా గుర్తించారు. అయితే తనను ఏక్షణంలో అరెస్టు చేస్తారనే భయంతో జాయ పరారీ అయినట్టు తెలుస్తోంది. మరో వైపు హైకోర్టులో ముందస్తు (యాంటిస్పేటరీ) బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. ఇందుకు పోలీసులు సైతం కౌంటర్ ఇచ్చినట్టు సమాచారం. అజ్ఞాతంలో ఉన్న సదరు నేత కోసం గాలింపులు కూడా ముమ్మరం చేశారు.

**ఊర్లు తిరుగుతూ.. సిగ్నల్ మారుస్తూ..**

పరారీలో కాంగ్రెస్ నేత జాయ మల్లేశం 20 రోజులుగా ఒక్క చోట ఉండకుండా ఊర్లు తిరుగుతుతున్నట్టు తెలుస్తోంది. ఆయన సెల్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు జాయను పట్టుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్న సమాచారం. అయితే మల్లేశం పోలీసులను మభ్యపెట్టేందుకు తెలివిగా ఓ ప్రాంతంలో ఉన్నట్టు సెల్ ఫోన్ ఆన్ చేస్తూ.. తర్వాత ఆఫ్ చేసి వేరే ప్రాంతానికి వెళ్తున్నట్టు సమాచారం. మొత్తానికి జాయ జాడ కోసం పోలీసులు ప్రత్యేక టీంను పంపినట్టు ఆ వర్గాల ద్వారా తెలిసింది.



**హైకమాండ్ చర్యలేవి..?**

జాయ మల్లేశం జనగామ కాంగ్రెస్ పార్టీలో చురుకైన నేతగా పేరుంది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం పనిచేశారు. అయితే జనగామలో కొమ్మూరి ఓడిపోవడంతో పార్టీలో జరిగిన పరిణామాలతో జాయ కొద్ది రోజులు తమ నేతకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు. ఇక ఇటీవల మరో అడుగు ముందేసి ఏకంగా జనగామ డీసీసీ పదవికి నామినేషన్ వేసి సోషల్ మీడియాలో హల్ చల్ చేశారు. ఊహించని రీతిలో మల్లేశంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కావడంతో ఆయన వ్యతిరేకవర్గం ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. అయితే ఇప్పటి వరకు హైకమాండ్ నుంచి ఎలాంటి చర్యలకు ఆదేశాలు అందలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రజిత



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజనిని ఎన్నుకున్నారు. అలాగే టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గండ్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం అప్పగించి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.

# సాగు నీటి కోసం ఆందోళన



**జనగామ, మన చౌరాస్తా :** దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతంలోని రిజర్వాయర్లు చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంని తహసీల్దార్ హుస్సేన్‌కు అందజేశారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య, జిల్లా కమిటీ సభ్యుడు బోడ రాములు సమావేశంలో చందు నాయక్ మాట్లాడుతూ జనగామ ప్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వారి నిర్లక్ష్యం వల్ల చెరువులు, కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం వేసిన సాగు అంచనాకు భిన్నంగా కేవలం 31 శాతమే రైతులు సాగు చేశారని, దీనిలో కూడా పూర్తిగా బోరు బావులు ఎండిపోవడంతో వేసిన నాట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన రైతులకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఉర్సుల కుమార్, పయ్యావుల భిక్షపతి, సీనియర్ నాయకులు గుర్రజాల లక్ష్మీనరసింహారెడ్డి, సీఐటీయూ నాయకులు తాండ్ర ఆనందం, కాసర్ల సర్సిరెడ్డి, రామ చొక్యం, కర్రె బీరయ్య, పేరబోయిన రామచంద్రు, అసర్ల ఐలయ్య, దండేబోయిన ఆంజనేయులు, మన్నే శోభన్ బాబు, కాసా జగన్, ఆత్మూరు ఎల్లయ్య, కర్రె శ్రీశైలం, బండ సిద్ధమ్మ, కాసర్ల సర్సిరెడ్డి, వెంకటరెడ్డి, అభిషేక్ జోషి పాల్గొన్నారు.

# స్నేహితురాలికి కుటుంబానికి ఆర్థిక సాయం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ఏబీవీ హైస్కూల్ 2003 బ్యాచ్ 10వ తరగతి చదివిన తమ మిత్రురాలు శోభ మరణించడంతో ఆ బ్యాచ్ చెందిన స్నేహితులు ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. శోభ కుమార్తె ప్రశాంతి రేఖ పేరుపైన స్నేహితులు అందరు కలిసి రూ.50 వేల ఫిక్స్ డిపాజిట్ చేసి ఆమెకు అందించారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, నేతి శ్రీమాన్, దండిగ రాజు, బానోత్ రమేష్ పాల్గొన్నారు.



# ‘నారాయణ’లో బోనాల వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు పోలేరమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ అవతారాలలో అలరించారు. బోనాలు పండుగ విశిష్టతను విద్యార్థులకు అర్థమయే రీతిలో వివరించారు. మన సంస్కృతి సంప్రదాయలను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవలని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హాన్ అన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రూపాలలో నిర్వహించిన ప్రదన్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో నారాయణ స్కూల్ డీజీఎం రిజ్వాన, ఆర్ఐ శ్రీనివాసచారి, ఏఓ ఎండీ అన్వర్, కోర్డినేటర్లు సాయి కృష్ణ, శ్యామల, అకాడమీ డీన్ విక్రమ్, వైస్ ప్రిన్సిపాల్స్ రేణుక, శ్రీలేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో బీఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జీలు ఉల్లెంగల నర్సింగ్, బాల్ద శ్రీధర్, ఉల్లెంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, ఇర్రి రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అనిల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లారెడ్డి, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ సత్తయ్య పాల్గొన్నారు.





# వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా : వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. మన జిల్లా మన నీరులో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని రఘునాథపల్లి పీఎస్‌లో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామజిక బాధ్యత అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సీఐ, ఎస్ఐ, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.





# వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షించాలి

వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు, కేజీబీవీల నిర్వహణపై సంబంధించిన అధికారులతో గూగుల్ మీట్ ద్వారా అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. పరిసరాల్లో చెత్త చెదారం తొలగించాలని, షపురుగులు వసతి గృహాల్లో రాకుండా చర్యలు తీసుకోవాలని, లైట్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు పడుకునే గదులు పరిశీలించి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడిచేసి చల్లార్చిన నీటిని ఇవ్వాలని, వంటగది పరిశుభ్రంగా ఉంచాలన్నారు.



# బచ్చన్నపేటలో దారుణ హత్య

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో మతిస్థిమితంలేని వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. చౌరస్తా వద్ద నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో రక్తపు మడుగులో ఉన్న ఆ వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం.. రాజిరెడ్డి అనే మతిస్థిమితం లేని వ్యక్తి తరచూ బచ్చన్నపేట వీధుల్లో తిరుగుతూ కనిపించేవాడు. అదే వ్యక్తి చౌరస్తా సమీపంలోని నిర్మాణంలో హత్యకు గురై ఉండటాన్ని గమనించిన వారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హామీద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టామని, హంతకులను త్వరలోనే గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.




# ప్రభుత్వ పాఠిల విద్యార్థలకు ఉచిత కంటి వైద్య శిబిరం

జనగామ రూరల్, మన చౌరాస్తా : జనగామ జిల్లా ఓబుళకేశవపూర్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లారనెట్ సంస్థ సహకారంతో విద్యా, ఆరోగ్య అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల దత్తత తీసుకోవడంతో పాటు, ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు వాసన్ ఐ హాస్పిటల్ వారితే కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళ్ల జోళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రెడ్డి, ఏఎస్‌వో శ్రీనివాస్, సంస్థ స్థాపకులు పెద్ది ప్రమోద, సహా వ్యవస్థాపకులు కలవేణి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, మాజీ డైరెక్టర్ మంగళంపెల్లి రాజు, కోఆర్డినేటర్లు రాజు, ఆంజనేయులు, మోటివేషన్ స్పీకర్ నరేష్ పాల్గొన్నారు.



## ఉత్సాహంగా
# గోరింటాకు ఉత్సవం

ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని దేవరకొండ రోడ్డు కనకదుర్గ కాలనీలో కమ్యూనిటీ హాల్లో సుంకరబోయిన శ్రీదేవి రామలింగం ఆధ్వర్యంలో శుక్రవారం కనకదుర్గ కాలనీ, నీలగిరి కాలనీ సూర్యవంశం కాలనీలతో పాటు వివిధ కాలనీలో చెందిన మహిళలు గోరింటాకు ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మహిళలు గోరింటాకు పాటలు పాడుతూ ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. - మన చౌరాస్తా, నల్లగొండ





# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

▪ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణంలోని సిరిపురం గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఇందిర మహిళ శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం తన నియోజకవర్గంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. ఒక మహిళ తన కుటుంబం కోసం తన అభివృద్ధి కోసం రూ.50 వేలు సంపాధించడమే కాక తనతో పాటుగా నలుగురికి ఉపాధి చూపెట్టడం గొప్ప విషయం అన్నారు. మహిళలు సాధికారిక దిశగా కొనసాగుతుండడంతో ప్రభుత్వం కూడా అత్యంత మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి పథకం మహిళల పేరుతోనే మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వసంత, డీపీఎం నళిని, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ జలమయం

జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వారం రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన జనానికి ఒకింత ఉపసమనం దొరికినట్టయ్యింది. అయితే కురిసిన చిన్నపాటి వర్షా నికి రోడ్లు జలమయం కావడం ఇబ్బందులు కూడా పడ్డారు. హైదరాబాద్ రోడ్డు, హన్మకొండ రోడ్డు డ్రైనేజీలు సరిగాలేక వర్షపునీటితో మురుగునీరు కలిసి రోడ్లపై పారడంతో వాహదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

- మన చౌరాస్తా, జనగామ







# నర్మెట గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డా..

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట గడ్డ బీఆర్‌ఎస్ అడ్డా అని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇక్కడ బీఆర్‌ఎస్ గెలుపుఖయమని పేర్కొన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నర్మెట మండలంలోని ఇప్పలగడ్డ, ఆగపేట, మాన్సింగ్ తండా గ్రామాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు బాల్దే సిద్ది లింగం, గంగం సతీష్ రెడ్డి, ఉడుగుల నర్సింహులు, ధర్మపురి శీను, మహమ్మద్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గులాబీ జెండా ఎగరడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ఒకతాటిపై కదలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయి నేతలతో పాటు గ్రామస్థాయి బీఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు చింతకింది సురేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి



**నల్లగొండ, మన చౌరాస్తా :** క్రిస్టియన్ల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ దీపక్‌జాన్ చెప్పారు. శుక్రవారం నల్లగొండలోని జరిగిన సిఆర్ఐ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా పాఠశాలలు, చర్చిలు, స్మశాన వాటికల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఉచితంగా సివిల్స్ కోచింగ్, విదేశి చదువులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్టు తెలిపారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ చేపడతామని అన్నారు. అనంతరం బిషప్ థమన్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ అర్లారెడ్డి, ఫాదర్ బాల, బ్రదర్ ఇన్నా, పాస్టర్ క్రిష్టోఫర్, మోసెస్, పసల శౌరయ్య, ఫాదర్ వీజన్, బాలస్వామి, ధన్‌రాజ్ రెడ్డి, జోసెఫ్, మరియమ్మ, ఆరోగ్యం, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ సన్మానం...

నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్టు చర్చిని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ కార్పోరేషన్ ద్వారా అమలు అవుతున్న రాయితీలను గురించి వివరించారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా ఉపాధి శిక్షణ ఇస్తామన్నారు. చర్చిలు, పాస్టర్లపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కొరకు ప్రత్యేక న్యాయవాదులను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పాస్టర్స్ సన్మానించారు.